ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 22.03.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆధునిక యుద్ధ తంత్రం ఇప్పుడు సరిహద్దులకు మాత్రమే పరిమితం కాలేదని, ఆర్థిక, డిజిటల్, ఇంధన, ఆహార రంగాలకు కూడా విస్తరించిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.
2. రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పీజీ కేటాయింపులను కేంద్ర ప్రభుత్వం మరో 20 శాతం పెంచింది.
3. 48 గంటల లోపు హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవకపోతే, ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్‌లను ధ్వంసం చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు.
4. భారత - ఐర్లాండ్ జట్ల మధ్య జూన్‌లో రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరుగుతుందని భారత క్రికెట్ నియంత్రణ మండలి BCCI ప్రకటించింది.

**RAJNATH- SAINIK SCHOOL**

ఆధునిక యుద్ధ తంత్రం ఇప్పుడు సరిహద్దులకు మాత్రమే పరిమితం కాలేదని, జాతీయ భద్రత అనేది ఆర్థిక, డిజిటల్, ఇంధన, ఆహార రంగాలకు కూడా విస్తరించిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఉత్తరాఖండ్‌లోని సైనిక్ స్కూల్ ఘోరాఖల్ రైజింగ్ డే, డైమండ్ జూబ్లీ వేడుకలను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ప్రసంగించారు. నేటి కాలంలో యుద్ధాలు సైబర్, అంతరిక్షం, సమాచార రంగాలలో కూడా జరుగుతున్నాయని, అందుకే బలమైన సైన్యం అవసరమని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో రక్షణ దళాలకు అత్యాధునిక ఆయుధాలు, సాంకేతికతను అందించడానికి ప్రభుత్వం అన్ని

ప్రయత్నాలు చేస్తోందని రక్షణ మంత్రి వెల్లడించారు. PPP నమూనాలో 100 కొత్త సైనిక్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని, అలాగే NCC ఖాళీలను కూడా పెంచుతామని తెలిపారు.

**బైట్ ... రాజ్ నాథ్ సింగ్**

సైనిక్ పాఠశాలల్లో బాలికలకు ప్రవేశం కల్పించడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని రక్షణ మంత్రి అన్నారు. ఈ బాలికలు భవిష్యత్తులో 'నారీ శక్తి'కి ప్రతినిధులుగా నిలుస్తారని, వివిధ రంగాలలో కొత్త శిఖరాలను అధిరోహిస్తారని రాజ్‌నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

## COOPER - EPIC FURY

ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ప్రారంభమైనప్పటి నుండి అమెరికా సైన్యం 130 ఇరాన్ నౌకలతో సహా మొత్తం 8 వేలకు పైగా సైనిక లక్ష్యాలపై దాడులు చేసిందని అమెరికా సెంట్రల్ కమాండర్, అడ్మిరల్ బ్రాడ్ కూపర్ తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత మూడు వారాల వ్యవధిలో ఒక నౌకాదళాన్ని ఇంత భారీ స్థాయిలో నిర్మూలించడం ఇదే మొదటిసారి అని ఆయన పేర్కొన్నారు.

**NSD**

## GOVT-LPG

రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పీజీ కేటాయింపులను కేంద్ర ప్రభుత్వం మరో 20 శాతం పెంచింది. దీంతో మొత్తం కేటాయింపు 50 శాతానికి చేరుకుంది. ఈ అదనపు గ్యాస్‌ను హోటళ్లు, రెస్టారెంట్లు, ధాబాలు, పారిశ్రామిక క్యాంటీన్లు, పాల డైరీలకు సరఫరా చేస్తారు. దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలిపింది. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను కోరింది. పట్టణ ప్రాంతాల్లోని వాణిజ్య వినియోగదారులు ఎల్‌పీజీ నుండి పీఎన్‌జీ కనెక్షన్లకు మారాలని ప్రభుత్వం సూచించింది.

**NSD**

## MCGS - MODIFICATIONS

కేంద్ర బడ్జెట్ 2025-26కి అనుగుణంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల తయారీదారులు, ఎగుమతిదారులకు మద్దతుగా ప్రభుత్వం పరస్పర క్రెడిట్ గ్యారెంటీ పథకం MCGS లో మార్పులు చేసింది. ఈ పథకం కింద, అర్హత కలిగిన ఎంఎస్ఎంఈలు యంత్రాలు, పరికరాల కొనుగోలు కోసం తీసుకునే 100 కోట్ల రూపాయల వరకు రుణ సదుపాయానికి నేషనల్ క్రెడిట్ గ్యారెంటీ ట్రస్టీ కంపెనీ లిమిటెడ్ ద్వారా 60 శాతం గ్యారెంటీని అందిస్తుంది. ఈ సవరణలు పథకం పరిధిని విస్తరించడంతో పాటు, నిబంధనల భారాన్ని తగ్గిస్తాయని, ఎగుమతిదారులైన ఎంఎస్ఎంఈ లకు ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

## TRUMP ULTIMATUM - IRAN

48 గంటల లోపు హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవకపోతే, ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్‌లను ధ్వంసం చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఆ కీలక జలమార్గాన్ని వెంటనే తెరవాలని, లేనిపక్షంలో కొత్త దాడులను ఎదుర్కోవాల్సి ఉంటుందని సరిగ్గా 48 గంటల సమయం ఇస్తున్నట్లు తన 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ అల్టిమేటం జారీ చేశారు. ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ ప్లాంట్‌తో మొదలుపెట్టి వివిధ ప్లాంట్‌లను అమెరికా లక్ష్యంగా చేసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. మరొక పోస్ట్ లో ట్రంప్ స్పందిస్తూ.. ఇరాన్ ఒక ఒప్పందం చేసుకోవాలని భావిస్తోందని, కానీ తనకు మాత్రం అందులో ఆసక్తి లేదని స్పష్టం చేశారు. తాను నిర్దేశించుకున్న లక్ష్యాలను అనుకున్న దాని కంటే ముందే సాధించానని తెలిపారు.

**NSD**

## PADYATRA - SHAHEED DIWAS

అమరవీరుల దినోత్సవం షహీద్ దివస్ ను పురస్కరించుకుని రేపు దేశ వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించనున్నట్లు మేరా యువ భారత్ ప్రకటించింది. "నా భారత్, నా బాధ్యత" అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమం జరుగుతుది. భారత యువ స్వాతంత్ర్య సమరయోధులు భగత్

సింగ్, శివరామ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్ థాపర్ చేసిన త్యాగాలకు నివాళిగా ఈ పాదయాత్రను చేపడతారు. యువతలోని శక్తిని, ఆదర్శాలను, ఆకాంక్షలను బాధ్యతాయుతమైన పౌరసత్వం వైపు మళ్లించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం 763 జిల్లాల్లో ఈ పాదయాత్రలు నిర్వహించనున్నారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో 10 వేల మందికి పైగా యువత భాగస్వామ్యంతో ప్రధాన కార్యక్రమం జరుగుతుంది. ఈ వేడుకలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి రక్షా ఖడ్సే, హర్యానా క్రీడల శాఖ మంత్రి గౌరవ్ గౌతమ్ పాల్గొంటారు.

**NSD**

**DAY-VP MAHA VISIT**

ఆధునిక, ప్రగతిశీల భావజాలాన్ని అనుసరిస్తూనే భారతదేశ సమున్నత సాంస్కృతిక వారసత్వాన్ని మర్చిపోకుండా ఉండాలని విద్యార్థులకు ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ సూచించారు. నాగ్ పూర్ లోని డాక్టర్ హెడ్గెవార్ స్మృతి మందిరంలో నిన్న జరిగిన 29వ జాతీయ యువజన పార్లమెంటులో ఉప రాష్ట్రపతి పాల్గొన్నారు. వికసిత భారత నిర్మాణంలో యువకులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వివాదాలను ప్రస్తావిస్తూ, చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు.

బైట్ ... సీపీ రాధాకృష్ణన్

**NSD**

## CRICKET - IND VS IRE

భారత పురుషుల జట్టు జూన్‌లో ఐర్లాండ్‌లో పర్యటించనుంది. అక్కడ రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరుగుతుందని భారత క్రికెట్ నియంత్రణ మండలి BCCI ప్రకటించింది. టీమ్ ఇండియా తన మొదటి టీ20 మ్యాచ్‌ను జూన్ 26న బెల్ఫాస్ట్ లో ఆడుతుంది. జూన్ 28న అదే వేదికపై రెండవ, చివరి టీ20 మ్యాచ్ జరుగుతుంది. గత ఎనిమిదేళ్లలో భారత జట్టు మూడుసార్లు

ఐర్లాండ్‌లో పర్యటించినప్పటికీ, 2007 తర్వాత మళ్లీ బెల్ఫాస్ట్ లో మ్యాచ్ ఆడటం ఇదే మొదటిసారి.

**NSD**

**TRIPTI EP-I 21.03.2026**

**RAJNATH- SAINIK SCHOOL**

Defence Minister Rajnath Singh has said, modern warfare now goes beyond borders, with national security covering economic, digital, energy and food sectors. Addressing the Raising Day and Diamond Jubilee celebrations of Sainik School Ghorakhal in Uttarakhand via video conferencing today, Mr Singh stressed the need for a strong military, backed by alert and prepared citizens, noting that conflicts today also involve cyber, space and information warfare.

**Byte- Rajnath Singh**

The Defence Minister highlighted that, under the leadership of Prime Minister Narendra Modi, government is leaving no stone unturned to equip the defence forces with niche weapons and technologies and promoting discipline among youth. He said 100 new Sainik Schools will be set up under the PPP model, and NCC vacancies will also be increased.

**Byte -Rajnath Singh**

The Defence Minister termed the admission of girls into Sainik Schools as a historic step. He said these girls will become the torchbearers of Nari Shakti and scale new heights across various sectors.

**<><> AMAN/1920**

**SUDHIR MP-II 22.03.2026**

**CRICKET - IND VS IRE**

The Board of Control for Cricket in India (BCCI) announced the schedule for Senior Indian Men's Team tour of Ireland for a two-match T20I series in June this year. The Men in Blue will play the first T20I on 26th of June in Belfast, followed by the second and last T20I on 28th of June at the same venue. Team India have toured Ireland three times in the past eight years. This tour will mark India’s return to Belfast for the first

time since 2007.
**CB/CHIRAG/NET/0421 HRS**

**CHIRAG::RZ NP-I 21.03.2026**
**PADYATRA - SHAHEED DIWAS**

Mera Yuva (MY)-Bharat will organise a nationwide Padyatra on Monday, marking the Shaheed Diwas. The initiative will be conducted under the theme MY Bharat, My Responsibility. The Padyatra will be a tribute to the sacrifice of India's young freedom fighters - Shaheed Bhagat Singh, Shaheed Shivaram Rajguru, and Shaeed Sukhdev Thapar. The Ministry of Youth Affairs and Sports said that the initiative aims to channelise the energy, idealism, and aspirations of youth towards responsible citizenship. The Padyatras will be organised across all 763 districts of the country, with a major event to be organised in Faridabad, Haryana, with participation of over 10 thousand youth. Minister of State for Youth Affairs and Sports Raksha Khadse and Sports Minister of Haryana Gaurav Gautam will be present on the occasion.

Every year, Shaheed Diwas serves as a powerful reminder that India's freedom was earned through sacrifice and courage. It reinforces the idea that freedom is not merely inherited, but must be strengthened and preserved through continuous collective effort. In this context, the Shaheed Diwas Padyatra seeks to transform remembrance into action by encouraging youth to actively participate in nation-building.

**AMAN/2133 HRS**

**SUDHIR MP-I 22.03.2026**
**MCGS - MODIFICATIONS**

The Government has modified the Mutual Credit Guarantee Scheme (MCGS) to Support Micro, Small and Medium Enterprises (MSME) Manufacturers and Exporters in line with Budget 2025-26. The scheme provides 60 per cent guarantee coverage by National Credit Guarantee Trustee Company Limited (NCGTC) to Member Lending Institutions for credit facility upto 100 crore rupees sanctioned to eligible MSMEs under MCGS-MSME for purchase of equipment and machinery. In a statement, the Ministry of Finance said that modifications expand coverage, reduce compliance burden, and provide targeted incentives for exporter MSMEs. Under the revised norms, the five per cent upfront contribution has been made refundable, with one per cent returned each year from the fourth year onwards, subject to satisfactory loan performance. The eligibility

criteria have also been expanded to include service sector MSMEs, while the minimum project cost requirement towards machinery and equipment has been reduced to 60 per cent from the earlier 75 per cent. As per the Ministry, the modifications in MCGS-MSME scheme are expected to facilitate increased availability of credit for purchase of Plant and Machinery and Equipment by MSMEs, including exporter MSMEs, and give a major boost to the manufacturing and export sector in India.

**AKSHIT/0409 HRS**

**CHIRAG:MS NP-II 21.03.2026**

**COOPER - EPIC FURY**

The United States' military has struck over 8 thousand military targets, including 130 Iranian vessels since the beginning of Operation Epic Fury against the Iranian regime. Commander of the United States Central Command, Admiral Brad Cooper, informed this while giving the fourth briefing on Operation Epic Fury. He said that these attacks by the US constitute the largest elimination of a navy over a three-week period since World War II.

**[BYTE - ADMIRAL COOPER**

**CHIRAG/NET/0252 HRS**

**SHUKLA::HC DP-I 21.03.2026**

**DAY VP-MAHA VISIT**

Vice President C.P. Radhakrishnan has urged students while following a modern and progressive mindset they should not forget the rich and diverse cultural heritage of our country. Vice President C.P. Radhakrishnan was addressing the 29th National Youth Parliament at the Maharshi Vyas Auditorium in Dr. Hedgewar Smriti Mandir in Reshimbagh at Nagpur today. While stressing participation of youths in Develoed India, Vice President called upon the youth to uphold the integrity of the Tricolor and ensure its continued glory in a 'Developed India' by the year 2047.

He further emphasized that, as the world currently grapples with the specter of global conflict, the only viable solution lies in dialogue and discourse. Highlighting the significance of the city of Nagpur, Mr.Radakrishanan noted that it was in this very historic city, in 1925, that Keshav Baliram Hedgewar founded the Rashtriya Swayamsevak Sangh (RSS). The event was attended by Governor of Maharashtra Jishnu Dev Sharma, Nagpur's Guardian Minister Chandrashekhar Bawankule, and a large gathering of students.

The 4 Day Indian Youth Parliament begins today in Nagpur centred around theme ' Indian Languages & Viksit Bharat@2047'. The participants will dwell upon the issues relating to this theme through discussion, papaer presentations.

**DHANANJAY WANKHEDE/NAGPUR/MAIL/1332**

**TRIPTI EP-I 21.03.2026**

**GOVT-LPG**

The Government has approved another 20 per cent allocation of commercial LPG to States, which would take overall allocation to 50 per cent including 10 per cent allocation based on ease of doing reforms for PNG expansion. This additional percentage of allocation shall be given on priority to sectors like restaurants, dhabas, hotels, industrial canteens, dairy, subsidised canteens and others run by State or local bodies. The government has assured citizens that there is no shortage of petrol, diesel, or LPG, urging people not to panic as it strengthens response measures amid tensions in West Asia. In a statement, the Ministry of Petroleum and Natural Gas said, Domestic LPG Production from refineries has been increased. The Ministry said, City Gas Distribution have been advised to Prioritise PNG Connections for Commercial Establishments. Apart from this, Commercial LPG consumers in major cities and urban areas are advised to switch to PNG. The government has asked states to take strict action against hoarding and black marketing. The Ministry said, raids continue across states and UTs to check LPG hoarding and black marketing

The Ministry of Ports, Shipping and Waterways has said, it is closely monitoring shipping movements, port operations, safety of Indian seafarers and continuity of maritime trade. It said, all Indian seafarers in the region are safe, with no incidents involving Indian-flagged vessels reported in the past 24 hours. The Ministry said that a total of 22 Indian-flagged vessels with 611 Indian seafarers remain in the western Persian Gulf region and DG Shipping is monitoring the situation. It said, more than 500 Indian seafarers have already been brought back safely apart from this, 15 Indian crew members of MT Safesea Vishnu safely return to India from Iraq.

**<><><> AMAN/1754**

**SUDHIR MP-II 22.03.2026**

**TRUMP ULTIMATUM - IRAN**

U.S. President Donald Trump has threatened to “hit and obliterate”

Iran’s power plants if Tehran does not reopen the Strait of Hormuz within 48 hours. Trump issued the ultimatum on Truth Social this morning, giving Iran exactly 48 hours to open the vital waterway or face a new round of attacks. He stated that the United States would target various Iranian power plants, starting with the biggest one first. In another post, Trump said that Iran wants to make a deal, but he does not, arguing that he has already achieved his objectives weeks ahead of schedule.
**PTI/0612 HRS**